ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబాబాద్
శనివారం 7 సెప్టెంబరు 2024

రైల్వేట్రాక్ కొట్టుకుపోవడంతో **రైతులకు నష్టం**

మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్

వివరాలు : 8



సికింద్రాబాద్‌లో దక్షిణ మధ్యరైల్వే డీఆర్ఎం బద్రేష్‌కుమార్‌జైన్‌కు సమస్యలను వివరిస్తున్న భూక్య మురళీనాయక్

జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా

గ్రామాలు పర్యటిస్తూ.. ప్రజాసమస్యలు తెలుసుకుంటా

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్

8లో..



జై జై వినాయక

నేడే వినాయక చవితి

- మానుకోటలో విక్రయాలకు సిద్ధంగా ఉన్న గణేష్ విగ్రహాలు
- రూ.2 వేల నుంచి రూ. 20 వేల వరకు ధరలు
- ప్రతిమల ప్రతిష్ఠాపనకు ముస్తాబైన మండపాలు
- జిల్లాలో పోలీసుల అనుమతి కోసం 150 దరఖాస్తులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 6 : జిల్లాలో వినాయక చవితి సందడి నెలకొంది. శనివారం ఉండ్రాళ్ల పండుగ జరుగనుండటంతో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించేందుకునిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. దీంతో పట్టణ, మండలకేంద్రాలు, గ్రామాల్లో విఘ్నేశ్వరుని నవరాత్రులు నిర్వహించడానికి భక్తులు సిద్ధమయ్యారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా వినాయక విగ్రహాలను భారీగా కొనుగోలు చేస్తారనే నమ్మకంతో వ్యాపారులు వివిధ రూపాల్లో తయారు చేశారు. చిన్నసైజు నుంచి మొదలుకొని భారీ సైజులో పెద్దమొత్తంలో విగ్రహాల షాపులను ఏర్పాటు చేశారు.

మరోపక్క అధికారులు మట్టివినాయక విగ్రహాలను పూజించాలంటూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. మరి కొన్నిచోట్ల మట్టివినాయక విగ్రహాలను తయారు చేసి, పంపిణీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ఏడాది నవంబరు, డిసెంబరులో స్థానిక ఎన్నికలు జరుగుతాయన్న సంకేతాలతో యువత, స్వచ్ఛంద సంస్థలు, పార్టీ నాయకులు ఎక్కువసంఖ్యలో గణనాథుల విగ్రహాలను కొనుగోలు చేస్తారనే ఆశలతో అమ్మకందారులు విగ్రహాల షాపులను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఊరూరా వివిధ రంగులతో ముస్తాబు చేసిన మండపాల్లో నేడు గణనాథులు కొలువుదీరనున్నారు.

ముస్తాబైన మండపాలు..

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లాలోని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మండపాల ఏర్పాట్లు చేశారు. టెంట్ సామగ్రిని తీసుకువచ్చి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు మండపాలను వివిధ రూపాల్లో, రంగురంగుల డిజైన్‌లతో అలంకరించేందుకు కసరత్తు చేస్తున్నారు. విద్యుత్‌కాంతుల నడుమ మండపాలను తీర్చిదిద్ది ఈనెల 7న వినాయక చవితిని పురస్కరించుకుని ఉత్సవ కమిటీలు ఆయా మండపాలలో గణనాథుడి విగ్రహాలను ఏర్పాట్లు చేయనున్నారు. ఈనెల 6 నాటికి జిల్లా వ్యాప్తంగా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు 150 మండపాలకు చెందిన నిర్వాహకులు మాత్రమే పోలీసుల అనుమతిపొందేందుకు దరఖాస్తులు చేసుకున్నట్లు పోలీస్ అధికారులు చెబుతున్నారు.

పెరిగిన ధరలు..

ఈ ఏడాది నవంబరు, డిసెంబరు నెలల్లో స్థానిక ఎన్నికలు జరుగుతాయనే నేపథ్యంలో వినాయక విగ్రహాల ధరలను కూడా భారీగానే పెంచినట్లు తెలుస్తోంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల తరుపున నాయకులు, కార్యకర్తలు జిల్లా, పట్టణ, మండల, గ్రామాల్లో యువత, స్వచ్ఛంద సంస్థలచే వినాయక విగ్రహాలను ఇప్పించనున్నారు. యువతను అనుకూలంగా మార్చుకునేందుకు ఇదొక అవకాశంగా ఉపయోగించుకోనున్న తరుణంలో విగ్రహాల ధరలను పెంచే అవకాశాలు లేకపోలేదు. ప్రజలు ఈ ఏడాది వేడుకల నిర్వహణకు ఆసక్తి కనబరచటంతో విగ్రహాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. సుమారు రూ.2 వేల నుంచి

మిగతా 8వ పేజీలో..



మహబూబాబాద్ నెహ్రూసెంటర్‌లో వినాయక పూజాసామగ్రి విక్రయిస్తున్న దృశ్యం



క్రేన్‌కు ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేసి వినాయకుడి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న మరిపెడ టౌన్ యువకులు

వరదలపై విమర్శించడానికి రాలేదు..

- తక్షణమే సాయం అందించండి
- పంట నష్టంపై కేంద్రానికి అంచనాలు పంపలేదు
- జాప్యం వద్దు.. సత్వరమే నివేదికను పంపాలి
- ప్రెస్‌మీట్‌లో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

మహబూబాబాద్, సెప్టెంబరు6 (ఆంధ్రజ్యోతి) : వరదలపై విమర్శించడానికి రాలేదు.. బాధితులకు తక్షణమే సాయం అందించి ఆదుకోవాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుటు ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికి పంట నష్టాలపై అంచనాలు వేయలేకపోయారని, ఆ పనులు వేగవంతం చేయాలని కోరారు. వరద బాధితుల ప్రాంతాల పర్యటనలో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లాకు ఈటల రాజేందర్, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మార్తినేని ధర్మారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకన్న, మాజీఎంపీ సీతారాంనాయక్ బృందంతో కలిసి, బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు వరద ప్రాంతాల్లో పర్యటించేందుకు వచ్చారు. మహబూబాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరదల్లో నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలని ధర్మం ఉంది.. రాజకీయంగా విమర్శలు చేయడానికి తాము రాలేదని, వరద బాధితులకు ధైర్యం చెప్పి ఓదార్చుతున్నామన్నారు. అనేక పంటలు, ఆస్తులు, గొర్రెలు, మేకలు, పశుసంపద, ప్రాణాలు, సర్వస్వం కోల్పోయిన కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని కోరారు. ఇప్పటికి అధికారులుపంటనష్టాలపై అంచనాలు వేయలేదని, జిల్లాలో కోతకు వచ్చిన పంటలు, కూలిపోయిన ఇండ్లతో ప్రజలు భారీగా నష్టపోయారని అన్నారు. వాగుల్లో పడి మృతి చెందిన వారికి నేటికి ఒక్కపైసా రాలేదన్నారు. పంట నష్టం పోతే రాష్ట్రప్రభుత్వం రూ.10 వేల ఇస్తామన్నారు. మొక్కజొన్న, ఇతర పంటలపై రూ.20 వేల నుంచి 40 వేల వరకు రైతులు పెట్టుబడులు పెట్టి ఉన్నారని, ఈ రూ.10 వేలు వారికి ఏ మూలకు సరిపోవని చెప్పారు. ఇప్పటికి వివిధ పంటలు నాలుగైదు రోజుల నుంచి నీటిలో మునిగిపోయి ఉన్నాయని, అవి మురిగిపోయి రైతులకునష్టం వాటిల్లుతుందని చెప్పారు. అనేక పొలాల్లో ఇసుక మేటలు వేసాయని, కొన్నిచోట్ల కోతకు గురయ్యాయని, తక్షణమే ఇసుక మేటలు తీసేందుకు తక్షణ సాయం అందించాలని కోరారు.

రాష్ట్రంలో వానలకు రూ.1300 కోట్లు నష్టం..

రాష్ట్ర వ్యాప్తంగా వరద ముంపుతో పంటలు, ఇండ్లు, పశువులతో సుమారు రూ.1300 కోట్లు నష్టం వాటిల్లిందని ఈటల రాజేందర్‌పేర్కొన్నారు. కానీ, రాష్ట్రప్రభుత్వం రూ.10 కోట్ల పైబడే నష్టం వాటిల్లిందని చెబుతున్నారని విమర్శించారు. జిల్లాలో రోడ్లు, బ్రిడ్జిలు కొట్టుకుపోయి అనేక ప్రాంతాలకు రాకపోకలు బంద్ అయ్యాయని, వెంటనే వాటిని పునరుద్ధరించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా వరదముంపు బాధితులకు ప్రతీ ఒక్కరు సాయం అందించాలని పిలుపునిచ్చారు.

మత్స్యకారులకు నగదు ఇవ్వాలి..

చెరువులలో వరదలకు చేపపిల్లలు కొట్టుకుపోయి మత్స్యకారులు నష్టపోయారని, వారికి చేపపిల్లల పంపిణీ కాకుండా నగదు ఇవ్వాలని ఈటల కోరారు. సాయం అని చెబుతున్నారే తప్ప.. బాధితులకు మాత్రం ఎలాంటి సాయం అందడంలేదని పేర్కొన్నారు. జేసీబీ, ఆటోలు వరదల్లో కొట్టుకుపోయ్యాయని, ఇండ్లలోకి 10 ఫీట్ల వరకు నీళ్లువచ్చి కట్టుబట్టలు తప్ప ఏమి మిగల్లేదని చెప్పారు. మహబూబాబాద్ జిల్లాలో అనేక ఇళ్లు కూలి నష్టపోయారని, అలాంటి వారికి రూ.5 వేలు, రూ.10 వేలసాయం అందిస్తే వారికి ఏమాత్రం సరిపోతాయని విమర్శించారు. రూ.1360 కోట్లు కేంద్రం నిధులు రాష్ట్రం వద్ద ఉన్నట్లు తమకు సమాచారం ఉందని, ఆ నిధులను వాడుకున్నది.. లేనిది చెప్పాలని, ఒకవేళ వాడుకోకుంటే ఆ నిధులను ఉపయోగించుకోవాలని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో

మిగతా 8వ పేజీలో..

రైలు ప్రయాణీకులకు కేసముద్రం వాసుల సేవలు భేష్ : ఎస్పీ



బాధితురాలకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న సుధీర్‌రాంనాథ్ కేకన్

కేసముద్రం, సెప్టెంబరు 6 : వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడడమే కాకుండా.. కేసముద్రంలో నిలిచిన రెండు రైళ్లలోని సుమారు 7 వేలమంది ప్రయాణీలకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేసిన పోలీసులు, వారికి సహకరించిన గ్రామస్థులను ఎస్పీ సుధీర్‌రాంనాథ్‌కేకన్ అభినందించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం వరద ముంపు బాధితులు 120 కుటుంబాలకు పోలీసుశాఖ తరఫున నిత్యావసర వస్తువులను ఎస్పీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న వారికి సహాయం చేసేందుకు ప్రతీ ఒక్కరు బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా వరద సహాయక చర్యల్లో పాల్గొన్న పోలీసులను, పలువురు యువకులను అభినందిస్తూ శాలువాలతో ఎస్పీ సన్మానించారు. డీఎస్పీ తిరుపతిరావు, రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం, కురవి, మహబూబాబాద్ ఎస్ఐలు జి.మురళీధర్‌రాజ్, సతీష్, దీపిక, ఏఎస్ఐ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ పోతే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి



యువతి పోగొట్టుకున్న ఫోన్‌ను అందిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

వరంగల్‌క్రైం, సెప్టెంబర్ 6: సెల్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అందిన ఫిర్యాదుల మేరకు సీసీఎస్‌పోలీసులు పట్టుకున్న సెల్‌ఫోన్‌లను శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతులమీదుగా అందచేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. దొంగతనం జరిగినా, పోగొట్టుకున్న ఫోన్ల ఆచూకీ తెలుసుకునేందుకు సీసీఎస్‌తోపాటు ప్రతీ పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 7,427 సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదులు రాగా, 3,998 గుర్తించి అందులో 2,846 ఫోన్లను యజమానులకు అందజేశామన్నారు. ఈ వారం రోజుల్లో 102 ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన అన్నారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే నంబర్ బ్లాక్ చేసి సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ అంబర్ కిషోర్ ఝా సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతోనే బీసీ హక్కుల సాధన

- డిక్లరేషన్ అమలు కోసం ఉద్యమం
- వివిధ పార్టీలు, సంఘాల పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న దాస్యం వినయ్ భాస్కర్

వడ్డేపల్లి, సెప్టెంబరు 6: ఐక్య ఉద్యమాలతోనే బీసీ హక్కుల సాధన సాధ్యమవుతుందని, కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం మహా ఉద్యమం, మరో పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆల్ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీలు, సంఘాల నేతలు, వక్తలు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ఓబీసీ జాక్ ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కామారెడ్డి డిక్లరేషన్ అమలు, సమగ్ర కులజనగణన, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం జరిగే ఉద్యమంలో బీఆర్ఎస్ ముందుంటుందన్నారు. మహాత్మాజ్యోతిరావుపూలే చూపిన మార్గంలో బహుజన హక్కుల కోసం ఎన్నో పోరాటాలు జరిగిన వరంగల్‌లో తెలంగాణ ఉద్యమం వల్ల వెనక్కి తగ్గారని అన్నారు. తెలంగాణ ఉద్యమస్ఫూర్తితో బీసీ హక్కుల సాధన ఉద్యమం చేయాలని బీసీ సమాజానికి పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ.. సకల సామాజికరంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా కోసం జరిగే పోరాటంలో ఆల్ ఇండియా ఓబీసీ జాక్ ముందు నడుస్తుందని స్పష్టం చేశారు. చట్ట సభల్లో బీసీ వాటా కోసం రాష్ట్రంలో 400 కిలోమీటర్ల పాదయాత్ర చేశామని తెలిపారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో పొందుపర్చిన అంశాలను సాధించడం కోసం పూలే, బీఆర్ అంబేద్కర్, పేరియార్ రామస్వామి, కొండా లక్ష్మణ్‌బాపూజీ వంటి మహనీయుల స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చిరుతల కక్షి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఓబీసీ జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజ, సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సీపీఎం నేత తిరుపతి, టీడీపీ నేత అర్షనపల్లి విద్యాసాగర్‌రావు, ప్రజా సంఘాల నాయకులు దారం జనార్ధన్, కేడల ప్రసాద్, గొల్లపల్లి వీరస్వామి, సోమా రామమూర్తి, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, చింతకింది కుమారస్వామి, సారంగపాణి, గురిమిళ్ల రాజు, చింతం ప్రవీణ్‌కుమార్ కోండ్ర నర్సింగరావు, చుంచు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

రూ.27 క్వింటాళ్ల రైస్ స్వాధీనం

వరంగల్ క్రైం, సెప్టెంబర్ 6: హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అమ్మవారిపేటలో రూ.71వేల విలువ కలిగిన 27 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్.యుగంధర్ అనే వ్యక్తి అమ్మవారిపేటలో తన కోళ్లఫామ్‌లో నిల్వ ఉంచిన పీడీఎస్ రైస్‌ను శుక్రవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి స్వాధీనం చేసుకున్నారు. విచారణ నిమిత్తం యుగంధర్‌ను మడికొండ పోలీసులకు అప్పగించారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ సీఐ ఎస్.రవికుమార్ ధ్రువీకరించారు.

9న వరంగల్ నగరానికి సీఎం

బాలసముద్రం, సెప్టెంబరు 6 : సీఎం రేవంత్‌రెడ్డి ఈనెల 9న వరంగల్ నగరానికి రానున్నట్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 9 తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఆర్ట్స్ కాలేజీకి చేరుకుంటారన్నారు. నయీంనగర్ బ్రిడ్జిని, కాళోజీ కళాక్షేత్రంను ప్రారంభిస్తారన్నారు.

చాక్‌పీసులపై వినాయకుల చిత్రీకరణ



చెన్నారావుపేట, సెప్టెంబరు 6: మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ ఉపాధ్యాయురాలు కాచ వరపు సంధ్య చాక్‌పీసులపై వినాయక దేవుళ్లను శుక్రవారం చిత్రీకరణ చేశారు. తన మైక్రో ఆర్టిస్టుతో వినాయక దేవుళ్ల చిత్రంతో పాటు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి.. ఏకో ఫ్రెండ్లీ గణేష్, జై గణేష్.. అనే నినాదాలను చాక్‌పీసులపై చిత్రీకరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంధ్యను సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అండెం కర్ణాకర్‌రెడ్డిలో పాటు పలువురు ఉపాధ్యాయులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మేడి రమేష్ గౌడ్, కృష్ణమోహన్, వల్ల వేణు, భద్రు, వైనాల రాజు, జున్నూతుల కవిత, బొజ్జ స్వప్న, కుండె రోజారాణి, సృజన, పొగాకుల రోజా, కేతిడి గౌతమి, దొంతి స్రవంతి, లక్క శ్రావణి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



WANTED
★ హన్మకొండ, కొత్తూరుజెండాలో 60 సం॥ల కట్టిన మంచంపై నున్న వ్యక్తికి అన్ని పనులు చేయుటకు పురుషులు/భార్యాభర్తలు ఇంటి, వంట పని చేస్తూ ఓపిక ఉన్న వారు కావలెను. సం॥ప్ర॥ 9908351387

AJW-199173

WANTED
★ ప్రముఖ కాలేజ్ హాస్టల్లో పని చేయుటకు అనుభవం కలిగిన వంట మాస్టర్ (మగ), మరియు లేడీ వార్డెన్స్ (ఫుల్‌టైమ్) కావలెను. సం॥ప్ర॥ 6305190609, 7386976303

AJW-199174

WANTED
★ వరంగల్, పరకాల, భూపాలపల్లి, కాటారం, ములుగు, నర్సంపేట, మహబూబాబాద్, జనగాం.TGYT న్యూ బ్రాంచ్‌ల నందు.ASM,SSM,SM,PA,IC. పోస్టులకై 10 to డిగ్రీ చదివిన స్త్రీలు మరియు పురుషులు కావలెను. సం॥ప్ర॥ 9492505566

AJW-5728

WANTED
★ మట్వాడ దగ్గర Function Hall లో పని చేయుటకు Experience ఉన్నా Manager కావలెను.13,000. Watchmen కావలెను జీతం 10K. సం॥ప్ర॥9246899594

AJW-00

WANTED
★ పని చెయుటకు సిస్టర్స్, అయాలు 3 Shifts (షిఫ్ట్) కావలెను. 8K. కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. బీటీస్ లైఫ్ హాస్పటల్, కాకాజీ కాలనీ, రోడ్ నెం.1, హన్మకొండ. సం॥ప్ర॥ 9989510003

AJW-199094

WANTED
★ గత 10 సం॥లుగా నగరంలో ఉన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలో వాచ్‌మెన్-క్లీనర్‌గా పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. (నివాస వసతి కలదు) మగవారికి బైక్ డ్రైవింగ్ వచ్చి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండవలెను. అడ్రస్ : VJL IT AUGMENTS PVT.LTD. సంతోషీమాత గుడి వెనుక, హంటర్ రోడ్, వరంగల్. సెల్ : 9849404363

AJW-199178

వెంటనే కావలెను
★ మా సెక్యూరిటీ ఆఫీస్ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్సు అనుభవం గల ఆఫీస్ అసిస్టెంట్ మరియు సెక్యూరిటీ గార్డ్సు వెంటనే కావలెను జీతం:10,000 to 15,000 + ESI, EPF. సం॥ప్ర॥ 6309922608, 9848022608

AJW-0425

ఉద్యోగ అవకాశాలు
★ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కాజీపేట, బ్రాంచ్ నందు మార్కెటింగ్ మరియు రికవరీలో పని చేయుటకు (Male) ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్. వయస్సు : 30 సం॥లలోపు, అర్హత : ఏదైన డిగ్రీ. సం॥ప్ర॥ 1-1-3,4, 2nd Floor, Opp : REC Petrol Pump, Main Road, Kazipet. Cont : 9676033301

AJW-14267

PLOT FOR SALE
★ హన్మకొండ, బాలసముద్రంలోని పార్కు ఎదురుగా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, 392 చ॥గల ప్లాటు (82 పొడవు) 43 ఫీట్ల రోడ్‌సైడ్ ప్లాటు అమ్మబడును. సెల్ : 9866455449, 9849071388

AJW-199177

PLOT FOR SALE
★ HNK Kits, కాలేజి అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గరలో 466 చ॥గ ప్లాటు(40x105) అమ్మబడును. సం॥ప్ర॥ 9553255936.

AJW-199018

FLAT FOR SALE
★ సుబేదారి రెవెన్యూ కాలనీ, శ్రీరామాలయం తర్వాత ఎడమ వైపు కొత్త అపార్ట్‌మెంట్ 2876 చ.అ. ఇండిపెండెంట్ Flats 3 బెడ్ రూంలు, హాలు, కిచెన్ అమ్మకానికి కలవు. సం॥ప్ర॥ 7793905045, 9603091861

AJH-531

KUDA PLOTS FOR SALE
★ Cityకి అతి దగ్గరలో GWMC పరిధిలో వెంటనే ఇళ్ళు నిర్మించుకునే KUDA PLOTS అమ్మబడును. N, E, W, Facingలో కలవు. సం॥ప్ర॥ 9666864866

AJW-199095

COMMERCIAL SPACE FOR RENT
★ 2250 Sft. Fully Furnished Office Space Available for Rent. NGO's Colony Main Road Near Sumangali Function Hall. Cont: 9502299500, 9849155229

AJW-199092

మిని కన్వెన్షన్ హాల్ లీజుకి ఇవ్వబడును
★ నాయింనగర్ Main Road రంగుబార్ ఎదురుగా ఉన్న టీ మీడియా హౌజ్ మిని కన్వెన్షన్ హాల్ లీజుకి ఇవ్వబడును. (50 to 100 Capacity A/c) Cont: 9700999786, 6301616123

AJW-199019

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్లార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.

AJW-199061

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే.
అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

3+2 స్కీం కలదు

TO-LET / RENT
★ 3 BHK Residence 2400 sft Semi furnished as per vastu, Lift & Generator, Car Parking available for rent @ Reddy Colony Near vikas H.School, HNK. 8886996262

AJM-12142

TO-LET
★ 250 sft గల 2 షట్టర్స్ రోడ్డు ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు షాపులకు, గోదాములకు, వర్క్ షాపులకు గాని కిరాయికి ఇవ్వబడును సెల్: 984823809

AJW-199019

SITUATION VACANT
★ వరంగల్ ఆఫీస్‌లో పనిచేయుటకు (Male / Female) Part Time / Full Time) కావలెను. ఆసక్తి గల వారు 98480 73605

AJH-0693

సిద్ధివినాయక వాటర్ ప్రూఫింగ్
★ మీ ఇల్లు కారుతుందా ! స్లాబ్ లీకేజ్, గోడ చెమ్మలు, గోడ క్రాకులు, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్న బాత్ రూమ్ లీకేజీలు బ్రాండెడ్ కెమికల్స్‌తో టెక్నికల్‌గా 10 సం.ల గ్యారంటీతో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. సం॥ప్ర॥ 7989775119

AJH-002600



సహృదయ సర్వీస్ హోమ్

హంటర్ రోడ్, విష్ణుప్రియ గార్డెన్, విద్యుత్ నగర్ ఫేస్ - II, హన్మకొండ.

విశ్రాంతి ఉద్యోగులు, వృద్ధులు, పేషంట్లకు విశాలమైన భవనం, ప్రశాంత వాతావరణం, 24 గం॥ ఆయా, నర్సు, డాక్టర్ సేవలు కలవు.

సంప్రదించండి : 9701046223

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ	9985400013, 8978510273
వరంగల్	9985406150, 9985408173
జనగామ	9866431354
మహబూబాబాద్	9985418040
తొర్రూర్	9985418040
నర్సంపేట	9985418040
భూపాలపల్లి	9985401232
పరకాల	9985401232

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఎంజేపీ ఆర్‌సీవోగా రాజ్‌కుమార్ నియామకం


వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 6: మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ గురుకులాల రీజనల్ కోఆర్డినేటర్‌గా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలను ఎం.రాజ్‌కుమార్‌కు అప్పగిస్తూ ఎంజేపీటీ గురుకులాల కార్యదర్శి బి.సైదులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ఆర్‌సీవో వై.మనోహర్‌రెడ్డి అనారోగ్య కారణాలతో తనను రిలీవ్ చేయాల్సిందిగా కోరడంతో రాజ్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు సెక్రెటరీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా రాజ్‌కుమార్.. ప్రస్తుతం కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలోని ఎంజేపీటీ బాయ్స్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు.

ఐటీఐల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 6: ప్రభుత్వ ప్రైవేటు ఐటీఐల్లో నాలుగో దశ ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా వరంగల్ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎం.చందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 ఉదయం 11గంటల లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని రోజువారి మెరిట్ ప్రాతిపదికన మాత్రమే సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఈ నెల 11 నుంచి 20 వరకు ప్రతీ రోజు సంబంధిత ఐటీఐలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 6: ఆయనో ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఈయన పేరు గౌరిశెట్టి రాజన్న గెజిటెడ్ హెడ్మాస్టర్. అయితేంటని అంటారా...? హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రం వాసి అయిన ఈయన తండ్రి గౌరిశెట్టి గోవర్ధన్ ఇక్కడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించారు. తర్వాత గౌరిశెట్టి రాజన్న ఇదే పాఠశాలలో చదుకున్నారు. ఇప్పుడు అదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఇంతే కాదు.. రాజన్నకు ముగ్గురు సంతానం ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించడం విశేషం. వంశీధర్, శాంతిప్రియ, సాయికృష్ణలు ఇక్కడే చదువుకున్నారు. తాను చదువుకున్న పాఠశాలకే ప్రధానోపాధ్యాయుడు అయిన రాజన్న దాతల సహాయంతో పాఠశాల చుట్టూ ప్రహరీగోడతో పాటు గేటును ఏర్పాటు చేశారు. కాగా, ఈయన ప్రభుత్వానికి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు కోసం దరఖాస్తు చేసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వమే రాష్ట్రంలోని ఇలాంటి సేవలు అందించిన వారికి ప్రత్యేకంగా ఫోర్‌రన్నర్స్ పేరుతో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కారం అందజేస్తారు. గురువారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గురుపూజోత్సవంలో గౌరిశెట్టి రాజన్నను ఉత్తమ ఉపాధ్యాయుడి సత్కారంతో గౌరవించారు.



హనుమకొండ నడిబొడ్డున ఉన్న పద్మాక్షిగుట్ట చుట్టూ విరివిగా వెలసిన నిర్మాణాలు



వరంగల్ బస్‌స్టేషన్ సమీపంలోని గోవిందరాజుల ఆలయం చుట్టూ నిర్మితమై ఉన్న భవనాలు, నిర్మాణాలు

దేవుడి మాన్యాలనూ దోచేశారు!

● వరంగల్ నగరంలో యథేచ్ఛగా ఆలయాల భూములు కబ్జా ● 17 ఆలయాలకు చెందిన 350ఎకరాల హాంఫట్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

కాకతీయుల రాజధానిగా వెలుగొందిన వరంగల్‌లో అనేక పుణ్యక్షేత్రాలున్నాయి. అంతేకాదు కాకతీయులకు పూర్వం నిర్మించిన ఆలయాలు కూడా ఎన్నో ఉన్నాయి. భద్రకాళి ఆలయం, వెయ్యి స్తంభాల గుడితో పాటు పద్మాక్షిమాత ఆలయం, సిద్ధేశ్వరాలయం, జలేశ్వరాలయం, ఎర్రగట్టు లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం, మెట్టుగుట్ట రామలింగేశ్వరాలయం, శ్రీరంగనాయక ఆలయం, శ్రీ వేంకటేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి ఆలయంతో పాటు అనేక ఆలయాలకు నిలయం వరంగల్. ఈ చారిత్రత్మక ఆలయాల పోషణ కోసం పూర్వమే ఎకరాలకొద్ది భూములను కేటాయించారు. టెంపుల్ సిటీగా వరంగల్ మహనగరం అభివృద్ధి చెందుతున్న క్రమంలోనే కబ్జాకోరులు ఆయలయాల మాన్యాలపై కన్నేసి దోచేస్తున్నారు. దీంతో వందల ఎకరాల భూములు మాయమవుతున్నాయి.

కబ్జా కోరల్లో ప్రముఖ ఆలయాల భూములు

వరంగల్ మహనగరంలో వెయ్యికి పైగా ఆలయాలున్నాయి. దేవాదాయశాఖ పరిధిలో ఉన్న ఆలయాలతో పాటు స్థానికులు నిర్మించుకున్న ఆలయాలు, ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న దేవాలాయలున్నాయి. వీటిలో అనేక ప్రముఖ ఆలయాలు దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్నాయి. అయితే దేవాదాయశాఖ ఆధీనంలో ఉన్న అనేక ఆలయాల భూములు కబ్జాలకు గురవుతున్నాయి. ప్రధానంగా హనుమకొండ పట్టణ నడిబొడ్డున ఉన్న పద్మాక్షిమాత ఆలయ భూములను దర్జాగా కబ్జా చేస్తున్నారు. ఈ ఆలయానికి సంబంధించి సర్వే నెంబర్లు 901, 902, 903, 904, 905, 906, 535, 890/బీ, 880లలో మొత్తం 72.23ఎకరాలున్నాయి. వీటిలో 8.20ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. ఇందులో ఆరుగురు ప్రముఖులు దేవాలయ భూమిని అక్రమించుకుని దర్జాగా ఇళ్ల నిర్మాణం చేసుకున్నారు. ఈ అక్రమాలపై విచారణ జరిపిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చేతులెత్తేశారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే పద్మాక్షి గుట్టకు సంబంధించిన 78.30ఎకరాల భూములు ఉండగా, ఈ భూములను పోరంబోకుగా మార్చారు. వీటిలో సుమారు 18ఎకరాలకు పైగా కబ్జాకు గురైంది. అలాగే హనుమకొండలోని సిద్ధేశ్వరాలయానికి సంబంధించిన సర్వే నెం.882లో 24.03ఎకరాల భూమి ఉంది. ఇందులో 9గుంటల స్థలం ప్రముఖ విద్యాసంస్థల యాజమాని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారు. అలాగే కాజీపేటలోని మెట్టుగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ భూములు 59.07ఎకరాలు ఉండగా 1.39ఎకరాల భూములు కబ్జాకు గురయ్యాయి. అలాగే మాత మునులపాటి వీరపిచ్చమాంబ పీఠంకు చెందిన సర్వే నెం. 879లో 1.14ఎకరాల భూమి ఉండగా, 10గుంటల భూమిని ఆరుగురు ఆక్రమించుకున్నట్టు దేవాదాయశాఖ గుర్తించింది.

హన్మద్గిరి రంగనాయకస్వామి ఆలయం (పెద్ద కోవెల) సర్వే నెం.552, 592/1, 807లలో 13.34 ఎకరాల భూమిలో 9.13ఎకరాల భూమిని 34మందికి పైగా ఆక్రమించుకుని పక్కా ఇళ్లు, భవనాలు నిర్మించుకున్నారు. వరంగల్ మట్టేవాడలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయానికి 4.21ఎకరాల భూములున్నాయి. ఈ భూముల్లో 1.11ఎకరాలను ఆక్రమించుకుని విద్యాసంస్థలు, పంక్షన్‌హాళ్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించుకున్నారు. అలాగే వరంగల్ గోవిందరాజుల గుట్ట మొత్తం 5.25ఎకరాల్లో విస్తరించి ఉండగా సుమారు 2.25ఎకరాల భూములు కబ్జాకు గురయ్యాయి. వరంగల్ రామన్నపేటలోని శ్రీమల్లికార్జునస్వామి (కుంటిభద్రయ్య) గుడికి 10ఎకరాల భూమి ఉంటే 8.10ఎకరాలు ఆక్రమణకు గురైంది. అలాగే రంగంపేటలోని హనుమాన్ గుడి5.38ఎకరాల భూమి ఉంటే మొత్తం భూమి స్వాహా చేశారు. అలాగే ఖిలా వరంగల్‌లోని స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయానికి 3.09ఎకరాల భూమి ఉంటే 33గుంటల భూమిని కబ్జాకోరులు అక్రమించారు. దేశాయిపేటలోని శ్రీరంగనాయకస్వామి ఆలయానికి చెందిన 19.19ఎకరాల భూములు ఉంటే 7.35ఎకరాల భూములు కబ్జాకు గురయ్యాయి. రంగాశాయిపేటకు చెందిన శ్రీసీతారామచంద్ర ఆలయానికి 22.29ఎకరాల భూములు ఉండగా, వీటిలో విలువైన 554.15చదరపు గజాల స్థలం అక్రమణకు గురైంది.

హనుమకొండ జిల్లా మడికొండలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయానికి చెందిన 470.34ఎకరాల భూములు ఉంటే, వాటిలో 264.34ఎకరాల భూములను స్వాహ చేశారని దేవాదాయశాఖ గుర్తించింది. అలాగే హసన్‌పర్తి మండలం ఎర్రగట్టు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన 12.30ఎకరాల భూములు ఉండగా, 3.06ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి. హనుమకొండలోని జగదీష్‌మందిర్‌కు చెందిన 15.21ఎకరాల భూములన్నీ స్వాహా చేశారు. హనుమకొండ రాగన్నదర్వాజలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి చెందిన 4.33ఎకరాల భూములు ఉండగా, వీటిలో 1.38ఎకరాల అత్యంత విలువైన భూములు కబ్జాకు గురయ్యాయి. మడికొండలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన 9.04ఎకరాల భూముల్లో 1.36ఎకరాల భూములను మాయం చేశారు. వీటితో పాటు వరంగల్‌లోని భోగేశ్వరాలయం, దుర్గేశ్వరాలయం, రాజ్‌పుత్ కాలనీలోని రామాలయం, హనుమకొండలోని శ్రీజలేశ్వరాలయం, చింతగట్టు సమీపంలోని బోడగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయానికి చెందిన భూములు అన్యాక్రాంతమైనట్టుగా ప్రచారం జరుగుతోంది. ఇలా నగరంలోని ప్రముఖ ఆలయాలకు సంబంధించిన సుమారు 350 ఎకరాల నుంచి 500 ఎకరాల భూములు కబ్జాకు గురైనట్టు అంచనా వేస్తున్నారు. రూ.వేల కోట్ల విలువైన భూములు కబ్జాలకు గురవుతున్నా ప్రభుత్వం దృష్టి సారించటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వీటిలోని ఆలయ భూములకు విముక్తి కల్పించాలని పలువురు కోర్టులో, లోకాయుక్తాలో కేసులు వేశారు.

నగరంలో దేవాదాయశాఖ గుర్తించిన ఆక్రమణలకు గురైన ఆలయ భూములివీ..

ఆలయం	ప్రాంతం	భూములు	కబ్జా భూమి
పద్మాక్షి ఆలయం	హనుమకొండ	72.23ఎకరాలు	8.20ఎకరాలు
సిద్ధేశ్వరస్వామి ఆలయం	హనుమకొండ	24.03 ఎకరాలు	0.09ఎకరాలు
ఎర్రగట్టు శ్రీశెంకటేశ్వరస్వామి	హసన్‌పర్తి	12.30ఎకరాలు	3.06ఎకరాలు
శ్రీసీతారామచంద్రస్వామి	మడికొండ	470.34ఎకరాలు	264.34ఎకరాలు
రంగనాయకస్వామి-పెద్దకోవెల	హనుమకొండ	13.34ఎకరాలు	9.13ఎకరాలు
శ్రీజగదీష్ మందిర్	హనుమకొండ	15.21ఎకరాలు	15.21ఎకరాలు
వీరపిచ్చమాంబ పీఠం	హనుమకొండ	1.14ఎకరాలు	0.10ఎకరాలు
శ్రీసీతారామచంద్రస్వామి	రాగన్నదర్వాజ	4.33ఎకరాలు	1.38ఎకరాలు
శ్రీవేణుగోపాలస్వామి ఆలయం	మడికొండ	9.04ఎకరాలు	1.36ఎకరాలు
శ్రీమెట్టు రామలింగేశ్వరస్వామి	మడికొండ	59.07ఎకరాలు	1.39ఎకరాలు
శ్రీమల్లిఖార్జునస్వామి ఆలయం	రామన్నపేట	10.00ఎకరాలు	8.10ఎకరాలు
శ్రీహనుమాన్ గుడి	రంగంపేట	5.38ఎకరాలు	5.38ఎకరాలు
శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం	రామన్నపేట	5.06ఎకరాలు	4.24ఎకరాలు
శ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామి	ఫోర్టు వరంగల్	3.09ఎకరాలు	0.33ఎకరాలు
శ్రీవేణుగోపాలస్వామి ఆలయం	మట్టెవాడ	4.21ఎకరాలు	1.21ఎకరాలు
శ్రీరంగనాయక ఆలయం	దేశాయిపేట	19.19ఎకరాలు	7.35ఎకరాలు
శ్రీసీతారామచంద్రస్వామి గుడి	రంగశాయిపేట	26.29ఎకరాలు	554.15చ.గ.

దేవుడికి భూమి దక్కేదెప్పుడో?

వరంగల్ నగరంలోని ఆలయ భూములు కబ్జాకోరల్లో చిక్కుకుని విలవిలలాడుతున్నాయి. కబ్జా భూముల్లో విద్యాసంస్థలు, షాపింగ్ మాల్స్, ఫంక్షన్ హాళ్లు, వెంచర్లు, అపార్ట్‌మెంట్లు నిర్మించారు. వేల కోట్ల రుపాయల భూములు కబ్జాలకు గురవుతున్నా స్వాధీనం చేసుకునేందుకు దేవాదాయ శాఖ దృష్టి పెట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. చాలా వరకు అక్రమణల్లో బడా బాబులు.. విద్యాసంస్థలు అధిపతులు, వ్యాపార వేత్తలతో పాటు ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించే నేతలు కూడా ఉన్నారు. దీంతో అక్రమ కట్టడాలపై దేవాదాయశాఖ కొరడా ఝుళిపించలేకపోతుందనే చర్చ జరుగుతోంది. అంతేకాకుండా చాలా వరకు ఆలయ భూములపై కోర్టుల్లో కేసులు, లోకాయుక్తలో ఫిర్యాదులున్నాయి. ఇవన్నీ ఎప్పుడు పరిష్కారమవుతాయో ఎప్పుడు దేవుడికి భూమి దక్కుతుందో అనే ఉత్కంఠలో భక్తులున్నారు. నగరానికి చెందిన ఎమ్మెల్యే కొండా సురేఖ దేవాదాయశాఖ మంత్రిగా ఉండటంతో మహనగరంలోని అక్రమణలకు గురైన దేవాలయాల భూములకు విముక్తి కల్పించేందుకు చొరవ చూపాలని భక్తులు మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారు.

నష్టం అంచనాలకు తక్షణమే చర్యలు చేపట్టాలి

● అడవిలో జరిగిన విపత్తును కేంద్ర హోంమంత్రి దృష్టికి తీసుకెళ్తాం ● మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ● ములుగుజిల్లాలో పర్యటన



తాడ్వాయి - మేడారం అడవుల్లో ప్రకృతి విధ్వంసంతో నేలరాలిన చెట్లను పరిశీలిస్తున్న మల్కాజిగిరి ఎంపీ రాజేందర్

తాడ్వాయి, సెప్టెంబరు 6: భారీ వర్షాలతో జరిగిన నష్టంపై అంచనా వేసేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని మల్కాజిగిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ అధికారులకు సూచించారు. శుక్రవారం ములుగు జిల్లా వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించిన ఆయన తాడ్వాయి మండలం జలగలంచవాగును పరిశీలించారు. అనంతరం తాడ్వాయి-మేడారం అడవుల్లో ఇటీవల విధ్వంసానికి గురైన అటవీ ప్రాంతాన్ని పరిశీలించి అక్కడి అటవీశాఖ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందలకాలం నాటి భారీ వృక్షాలు సైతం నేల రాలాయని, 500ఎకరాల్లో లక్షకుపైగా చెట్లు నేలరాలి ఉంటాయని భావిస్తున్నట్లు వెల్లడించారు. ఏ జాతి మొక్కలైతే విధ్వంసానికి గురయ్యాయో మళ్లీ ఆజాతి మొక్కలను పెంచేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. దేశంలో ఎప్పుడూ ఇలాంటి విపత్తు జరగలేదని, ఈవిషయాన్ని కేంద్ర హోంమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో జరిగిన విపత్తును దేశం ఒక పాఠ్యాంశంగా తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తంచేశారు. వరదల కారణంగా పేదలు, రైతులు నష్ట పోయిన వివరాలను అడిగి తెలుసు కోవడానికి ఈ ప్రాంతాన్ని సందర్శించడం జరిగింద ని అన్నారు. ఈటల వెంట మాజీ ఎంపీలు గరికపాటి మోహన్‌రావు, అజ్మీరా సీతారాంనాయక్, మాజీ ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, ధర్మారావు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీరా ప్రహ్లాద్, ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, నాయకులు బర్తపురం నరేష్, మల్లెల రాంబాబు, సలేందర్, పాపా రావు, సిద్దబోయిన సురేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పొలాల్లో ఇసుక మేటలను ప్రభుత్వమే తొలగింపజేయాలి : ఈటల

గోవిందరావుపేట : భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన వారిని ఆదుకుంటామని ప్రభుత్వం ప్రకటన మాత్రమే చేసిందని, అధికారులతో క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే జరిపించి తక్షణమే సాయాన్ని అందజేయాలని, పొలాల్లో వేసిన ఇసుక మేటలను ప్రభుత్వమే తొలగింపజేయాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. గోవిందరావుపేట మండలంలోని పస్రా శివారులో గుండ్లవాగు వరదకు దెబ్బ తిన్న వరిపొలాలను పలువురు బీజేపీ నేతలతో కలిసి శుక్రవారం పరిశీలించారు. గతంలో గుండ్లవాగు ప్రాజెక్టుకు బుంగ పడటంతో కోతకు గురై, ఇసుక మేటలు వేసి వందలాది ఎకరాలు దెబ్బతిన్నాయని, రూ.5వేల నుంచి రూ.2 లక్షల వరకు ఖర్చుచేసి భూములను సాగుకు యోగ్యంగా మలుచుకుంటే వరదలతో మళ్లీ మేటలు వేశాయని, దీంతో రైతులు తీవ్ర వేదన చెందుతున్నారన్నారు. ఎకరానికి రూ.10 వేల నష్టపరిహారం ఇవ్వడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మేటలు వేసి, కోతకు గురైన పొలాలను సాగుకు యోగ్యంగా మార్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుండ్లవాగుకు ఇరువైపులా కరకట్ట నిర్మించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా వరద బాధితులను ఆదుకుంటామని తెలిపారు. ఆయన వెంట మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, నాయకులు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, అజ్మీరా ప్రహ్లాద్, ఏనుగు రవీందర్‌రెడ్డి, జినుకుల కృష్ణాకర్‌రావు, శీలమంతుల రవీంద్రాచారి, భరతాపురం నరేష్, తక్కళ్లపల్లి దేవేందర్‌రావు, కొత్త సుధాకర్‌రెడ్డి, రుద్రారపు సురేష్, జాడి వెంకట్, నామవరపు విజయలక్ష్మి, కొత్త సురేందర్, నగరపు రమేష్, కర్ర సాంబశివరెడ్డి, చంద జ్యోతి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



రైతుతో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

ఉధృత గోదావరిని దాటలేక..

- తెలంగాణలో నిలిచిపోయిన మావోయిస్టులు
- ఈ క్రమంలోనే ఎన్‌కౌంటర్

హైదరాబాద్/చర్ల, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో భద్రతా బలగాల నుంచి తప్పించుకునేందుకు తెలంగాణలోకి వచ్చిన మావోయిస్టులు.. ఇక్కడా గాలింపు తీవ్రం కావడంతో తిరిగివెళ్లే ప్రయత్నం చేశారు. కానీ.. గోదావరి ఉధృతి వారికి అడ్డుగా మారింది. ఫెర్రీ పాయింట్ల వద్ద పోలీస్ నిఘా, కూంబింగ్ ముమ్మరం చేయ టడంతో తప్పించుకునే మార్గం లేకపోయింది. భద్రాది కొత్తగూడెం జిల్లా కరకగూడెం అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లో బలగాల నుంచి తప్పింటచుకోవడంతో పాటు తెలంగాణలో పట్టు సాధిం చేందుకు వీరు వేసవిలో గోదావరి నది దాటి వచ్చారు. ఇప్పు డు అదే గోదావరిని అధిగమించలేక ప్రాణాలు కోల్పోయారు.

కాగా, గురువారం నాటి ఎన్‌కౌంటర్‌లో భద్రాద్రి కొత గూడెం-అల్లూరి సీతారామరాజు (బీకే-ఏఎస్ఆర్) డివిజన్ కమిటీ సభ్యులు ఆరుగురు మృతిచెందిన సంగతి తెలిసిందే. మణుగూరు లోకల్ గెరిల్లా స్క్వాడ్ (ఎల్జీఎస్) కార్యదర్శి వీరన్న అలియాస్ లచ్చన్న, ఆయన భార్య, మణుగూరు ఎల్జీఎస్ కమాండర్ పూనం లక్కె సహా మరో నలుగురు చనిపోయారు. లచ్చన్న నేతృత్వంలో దళం తెలంగాణలోకి మే నెలలోనే వచ్చింది. బలగాలకు చిక్కకుండా సంచరించింది. అయితే, తెలంగాణ పోలీస్‌లు వారి కదలికలను పక్కాగా పసిగట్టడంతో కరకగూడెం ఎన్‌కౌంటర్ జరిగింది. మరో టవైపు ఈ ఏడాది 6 నెలల్లో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో 100 మందిపైగా మృతి చెందారు. 300 మంది లొంగిపోయారు. 250 మంది వరకు అరెస్టయ్యారు. ఛత్తీస్‌గడ్‌లో కొంతకాలంగా భద్రతా బలగాలు 'ఆపరేషన్ కగార్' పేరుతో దాడులు చేస్తున్నాయి. ఇటు ఒడిసా, తెలంగాణ, ఏపీలోనూ కట్టుదిట్టం చేయడంతో మావోయిస్టులు తప్పించుకునే వీల్లేకపోతోంది. కేంద్ర హోం శాఖ ఆదేశాలతో అన్ని రాష్ట్రాల పోలీస్‌లు కూంబింగ్‌లతో మావోయిస్టుల స్థావరాలకు చేరువవుతుండడంతో అగ్ర నేతలు సురక్షిత స్థావరాల కోసం చూస్తున్నారు. నారాయణపుర్, బీజాపుర్, కాంకేర్ నుంచి కీలక నేతలు మహారాష్ట్ర, ఒడిశా, జార్ఖండ్‌తో పాటు తెలంగాణ వైపు వచ్చారన్న సమాచారంతో పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. కేంద్ర కమిటీలో చాలామంది వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు.

ఇబ్బందికరంగా మారిన విభేదాలు

తెలుగు రాష్ట్రాలకు చెందిన నీల్సోను ఇన్‌ఫార్మర్ నెపంతో హతమార్చాక.. మావోయిస్టు పార్టీలో విభేదాలు తీవ్రమైనట్లు సమాచారం. దళంలో ఎవరు ఇన్‌ఫార్మర్, ఎవరు కాదు అన్న విషయంలో సందేహాలు నెలకొన్నాయి. రఘునాథపాలెం ఎన్‌కౌంటర్ సైతం ద్రోహులు ఇచ్చిన సమాచారంతోనే జరిగిందని పార్టీ ప్రకటించింది. తెలంగాణ- ఏపీ కేడర్‌లోనే కోవర్టులు ఎక్కువగా ఉన్నారన్న ప్రచారం ఉంది. అందుకే, వీరిని హిడ్మా తమ గ్రూప్‌తో దూరంగా ఉంచుతున్నారని తెలిసింది. కొద్ది రోజుల కిందట హిడ్మా బెటాలియన్ కేడర్లు కేంద్ర కమిటీ సభ్యుడైన చంద్రన్న టెంట్‌పై రాత్రివేళ దాడి చేసినట్లు సమాచారం. ఓవైపు పోలీసు క్యాంపులు, ఎన్‌కౌంటర్లు, మరోవైపు కేడర్ దూరం అవుతుండడం పార్టీని ఇరకాటంలో నెట్టేస్తున్నాయి.

విడిపోయి పట్టు కోల్పోయి..

విభేదాలు, ఎన్‌కౌంటర్లు, ఇతర పరిణామాలతో కొంత కాలంగా మావోయిస్టులు బృందాలుగా ఏర్పడి సంచరిస్తున్నారనే చర్చ సాగుతోంది. 30 నుంచి 50 మంది బృందాల్లో నేడు 10 మందే ఉంటున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌కౌంటర్లకు చిక్కుతున్నారని తెలుస్తోంది. కరకగూడెంలో ఏడుగురు, బీజాపూర్, దంతెవాడలో 10-15 మంది సభ్యులే ఉండడం గమనార్హం. ఏప్రిల్‌లో కర్రి గుట్టలపై జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు ఉన్నారు. మావోయిస్టులు జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే బలగాలకు చిక్కుతున్నట్లు చెబుతున్నారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణలో రెండు రోజుల్లో ఇద్దరు అగ్రనేతలు మృతి చెందారు. వీరిలో పార్టీలోని నాయకులు, సభ్యులకు దిశానిర్దేశం చేసే మొదటి తరం నాయకుడు రణదేవ్ దాదా ఉన్నారు. లచ్చన్న మృతి తెలంగాణలో మావోయిస్టు పార్టీకి కోలుకోని దెబ్బగా చెబుతున్నారు.

తెలంగాణలో అడుగుపెట్టనివ్వతం : డీజీపీ జితేందర్

తెలంగాణలో మావోయిస్టులను అడుగు పెట్టకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని డీజీపీ జితేందర్ తెలిపారు. జనజీవన స్రవంతిలో కలిసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో పెద్ద మొత్తంలో ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సీఎం.. ఉట్టి మాటలు కట్టిపెట్టు..

- వరద బాధితులకు ఆర్థిక సాయం అందించాలి
- ఎంపీ ఈటల రాజేందర్

మరిపెడ/మరిపెడ రూరల్, సెప్టెంబరు 6: సీఎం రేవంత్‌రెడ్డి ఉట్టి మాటలు కట్టిపెట్టి.. తక్షణమే వరద బాధితులకు ఆర్థిక సహాయం ఇవ్వాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం సీతారాంతండా ఆకేరు వరదబాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి నిత్యావసర సరకులను అందచేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సీతారాంతండావాసులు అర్ధరాత్రి ఉప్పెనలా వచ్చిన ఆకేరు వరదకు ఇళ్లమునిగి సర్వం కోల్పోయారని, కట్టుబట్టలతో మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ తండాకు వచ్చి బాధితులను పరామర్శించినప్పటికీ, ఒక్క రూపాయి ప్రభుత్వం నుంచి అందివ్వకపోవడం శోచనీయమన్నారు. వరద బాధితులను పరామర్శించి రేవంత్‌రెడ్డి ఉట్టిమాటలు చెప్పి వెళ్లారని ఆరోపించారు. ఇప్పటికైనా బాధితులకు పరిహారం ఇవ్వాలన్నారు. లేకుంటే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని క్షమించరన్నారు. మరిపెడ మండలంలోని భారీ వర్షానికి నష్టపోయిన బీచ్‌రాజ్‌పల్లి, ఉల్లేపల్లి, పురుషోత్తామాయగూడెం, బాల్నిధర్మారం, సీతారాం, భూక్యా తండాల ప్రజలకు బీజేపీ తరుపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈటల వెంట జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్, బీజేపీ క్రమశిక్షణ సంఘం రాష్ట్ర కన్వీనర్ మార్తినేని ధర్మరావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, జిల్లా పార్టీ అధ్యక్షుడు వైవీ రావు, స్థానిక నేతలు గంగాధర్, లింగంనాయక్, సుధాకర్, భాస్కర్, జనార్దన్ ఉన్నారు. అనంతరం మరిపెడలోని కార్గిల్ స్థూపం దగ్గర అమర జవాన్లకు నివాళులర్పించారు.



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఈటల రాజేందర్

బొగత సందర్శన పునఃప్రారంభం

వాజేడు, సెప్టెంబరు 6: తెలంగాణ నయాగరా బొగత జలపాతం సందర్శనను శనివారం నుంచి పునఃప్రారంభిస్తున్నట్లు ఎఫ్ఆర్‌వో చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 31 నుంచి భారీ వర్షాల కారణంగా జలపాతం సందర్శనను ఫారెస్టు అధికారులు నిలిపివేశారు. ఈనేపథ్యంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో తిరిగి పర్యాటకులను సందర్శనకు అనుమతిస్తున్నట్లు వెల్లడించారు. పర్యాటకులు ఈతకొలనులో దిగేందుకు అనుమతులు లేవని, కేవలం సందర్శనకు మాత్రమే అనుమతి స్తున్నట్లు ఆయన తెలిపారు. బొగత వద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉండటంతో పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మక్కలకు మస్తు గిరాకీ

ఏనుమాములలో క్వింటా రూ.3,015 పలికిన ధర

వరంగల్ వ్యవసాయం, సెప్టెంబరు 6: ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో మొక్కజొన్న (మక్క)లకు గిరాకీ పలుకుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం మార్కెట్లో మక్కలు క్వింటా ధర రూ.3015 పలికగా గతంలో ఇంత ధర ఎప్పుడూ పలకలేదని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. హనుమకొండ జిల్లా నడికుడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన సురావు కిషన్‌రావు 116 బస్తాల మక్కలు అమ్మకానికి తీసుకుని రాగా హెచ్‌జీఎల్ అడ్తి ద్వారా వెంకటరమణ ఎంటర్ ప్రైజెస్ క్వింటాకు రూ. 3,015 చొప్పున కొనుగోలు చేశారు. దీంతో రైతు కిషన్‌రావు హర్షం వ్యక్తం చేశారు. గతంలో మార్కెట్లో కనీస మద్దతు ధర కూడా పలకలేదని, కానీ ఇప్పుడు ఆశించిన దానికంటే అధికంగా వస్తోందని చెబుతున్నారు. రాష్ట్రంలో చికెన్ వినియోగం పెరిగిపోవడంతో కోళ్ల పెంపకం పెరిగిందని, కోళ్ల దాణా కోసం ఎక్కువగా మొక్కజొన్నలు వినియోగిస్తుండడంతో డిమాండ్ పెరిగిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. అలాగే బిస్కెట్, మద్యం తయారీలో వాడకం, ఇతర ఆహార పదార్థాల తయారీలోనూ వినియోగం పెరుగడం ధరలు పెరుగడానికి కారణమని వ్యాపారులు తెలిపారు.



మార్కెట్‌కు మొక్కజొన్నలను అమ్మకానికి తీసుకువచ్చిన రైతు కిషన్‌రావు

మార్కెట్‌లో మక్కల ధరలు ఇలా..

ధర	2020-21	2021-22	2022-23	2023-24
గరిష్ఠ	రూ.1,895	రూ.2,551	రూ.2450	రూ.3015
కనిష్ఠ	రూ.1,285	రూ.1,285	రూ.1000	రూ.1221

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్‌ఎడ్యుకేషన్, సెప్టెంబరు 6 : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థులు ఈనెల 20 వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వకళాశాల ప్రిన్సిపాల్ తిరుపతిరెడ్డి శుక్రవారం తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మెరిట్ ప్రాతిపాదికన మాత్రమే సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. ఈనెల 11వ తేదీ నుంచి 20 వరకు రోజూ ఉదయం 11 గంటలకు ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు సంబంధిత కళాశాలల్లో మధ్యాహ్నం ఒంటిగంటలలోపు సంబంధిత సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకొని, సీటురాని వారు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరంలేదన్నారు.

‘ఉపాధ్యాయుడే విద్యార్థికి మార్గదర్శి’


వికాస్ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు, చైర్మన్ ఇందిర

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 6 : ఉపాధ్యాయుడే విద్యార్థికి మార్గదర్శి అని వికాస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు, చైర్మన్ ఇందిర అన్నారు. జిల్లా కేంద్రంలోని వికాస్ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అధ్యాపకులు,ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు పద్మావతి, రేవతి, సునిత, లక్ష్మీప్రసన్న, రేష్మా, మాధవి, అధ్యాపకులు ఆసియా నస్రిన్, సునీత, వెంకన్న, యుగందర్, సారంగం, విజయ్, శ్రీను, నరేష్ పాల్గొన్నారు.

కేసముద్రం ఎంపీడీవోగా ఉదయశ్రీ

కేసముద్రం, సెప్టెంబరు 6 : కేసముద్రం ఎంపీడీవోగా ఉదయశ్రీ శుక్రవారం విధుల్లో చేరారు. గార్ల మండల పరిషత్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఆమె పదోన్నతి పొంది బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా హరిప్రసాద్ తన ఎంపీవో స్థానంలో విధులు నిర్వహించనున్నారు.

పాఠశాలల్లో వినాయక చవితి వేడుకలు


మహర్షి విద్యాలయలో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్న చిన్నారులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 6 : జిల్లా కేంద్రంలోని మహర్షి విద్యాలయ, హోలీ ఏంజిల్స్ హైస్కూల్‌లో శుక్రవారం వేర్వేరుగా వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. 7న వినాయక చవితి పర్వదినాన్నిపురస్కరించుకొని ఆయా పాఠశాలల్లో విద్యార్థులచే మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించి, విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మహర్షి విద్యాలయ కరస్పాండెంట్ ఎం.సుధాఅర్జున్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు పండుగల విశిష్టత, ప్రాముఖ్యతలను తెలియజేసేందుకు వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హోలీ ఏంజిల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు సాంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులచే కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

నెల్లికుదురు, సెప్టెంబరు 6 : మండలంలోని రావిరాల వరద బాధితులకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాకతీయ యునివర్సిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈశం నారాయణ మాట్లాడుతూ రావిరాలలో నిరాశ్రయులైన 140 మంది వరద బాధితులకు నిత్యావసర వస్తువులు అందజేసినట్లు తెలిపారు. డీఐవో మదార్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు అనిల్, బరిగెల నారాయణ. అధ్యాపకులు పాల్గొన్నారు.

రూ.40 వేల విలువైన బియ్యం పంపిణీ


కేసముద్రం స్టేషన్‌లో వరద ముంపు బాధితులకు బియ్యం పంపిణీ చేస్తున్న జాటోత్ హరీష్‌నాయక్

కేసముద్రం, సెప్టెంబరు 6 : కేసముద్రం స్టేషన్‌లో30 కుటుంబాలకు 25 కిలోల చొప్పున రూ.40 వేల విలువైన బియ్యాన్ని వరద ముంపునకు గురైన బాధితులకు మాజీ సర్పంచ్ జాటోత్ సుజాతహరీష్‌నాయక్ శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముత్యాల శివకుమార్, ముల్క మురళి, నర్సింగం వెంకటేశ్వర్లు, రఫీ, బానోత్ బుడ్డానాయక్, శీలం సత్యనారాయణ, గొట్టం లక్ష్మీనారాయణ, మురళి, దేవేందర్ పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

● ఇద్దరు నిందితులు అరెస్ట్

నెల్లికుదురు సెప్టెంబరు 6 : అక్రమంగా తరలిస్తున్న గంజాయిని శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై సీహెచ్.రమేష్‌బాబు కథనం ప్రకారం. ఒడిసా రాష్ట్రం మాల్కాంజిరి జిల్లా బెజయ్‌వాడకు చెందిన బాబుల మాడి, రతన్ మాడియాలు ఇద్దరు కలిసి మహబూబాబాద్ వైపు నుంచి నెల్లికుదురుకు ఆటోలోరూ.1,58,250 విలువచేసే 6.33 కిలోల గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. ఆటోను సీజ్ చేసి, ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు రమేష్‌బాబు తెలిపారు.

మట్టి వినాయక విగ్రహాలనే ఉపయోగించాలి

● తహసీల్దార్ దామోదర్, ఎస్ఐ మురళీధర్‌రాజ్

కేసముద్రం, సెప్టెంబరు 6 : చెరువుల్లో జలకాలుష్యాన్ని నివారించేందుకు మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలని తహసీల్దార్ టి.దామోదర్, ఎస్ఐ జి.మురళీధర్‌రాజ్ అన్నారు. కేసముద్రం స్టేషన్‌లో సరస్వతి జువెల్లర్స్ యజమాని తంగెళ్లపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో 500 మట్టి వినాయకవిగ్రహాలను శుక్రవారం తహసీల్దార్, ఎస్ఐ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 ఏళ్లగా ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తంగెళ్లపల్లి నందయ్య, పోలం చంద్రశేఖర్, తవిడిశెట్టి లక్ష్మయ్య బెజ్జం ప్రేమ్‌కుమార్, చింతా కరుణాకర్, సామల నర్సయ్య, వెంకటేశ్వర్లు, రాపోలు శంకరయ్య, నల్ల కిరణ్ పాల్గొన్నారు.

హోం గార్డుల ఒకరోజు వేతనం విరాళం


ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్‌కు చెక్కును అందజేస్తున్న హోంగార్డులు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబరు 6 : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన వారిని ఆదుకునేందుకు జిల్లా హోంగార్డులు తమ ఒకరోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్‌కు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా హోంగార్డుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు జంపయ్య మాట్లాడుతూ వరదలతో నష్టపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు తమవంతు సాయంగా ఒకరోజు వేతనాన్ని హోంగార్డులు అందరు కలిసి ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. కోశాధికారి ఎల్లాగౌడ్, తిరుపతి, రవి, శంకరయ్య. వీరమల్లు, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

లచ్చిరెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

● టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబరు6 : తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఒకరోజు మూల వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి ఇచ్చినటువంటి నిర్ణయానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా చెప్పుకునే లచ్చిరెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారంతెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగుల్లో 90 శాతం ఉద్యోగ సంఘాలకు ప్రాతినిధ్యం నుంచి తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ (టీజీఈజేఏసీ) నిర్ణయాన్ని ఉద్యోగులంతా స్వాగతిస్తుండగా, లచ్చిరెడ్డి మాత్రం దీనిపై దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. జేఏసీ నాయకులంతా ముక్త కంఠంతో ఆయన వ్యాఖ్యలను ఖండించాలని కోరారు. ఈ సమావేశంలో మహ్మద్ రఫీ, పి.సదానందం, షేక్ యాకూబ్, కళ్లెం వెంకట్‌రెడ్డి, బలాష్టి రమేష్, ఆవునూరి రవి, ఎస్కే. యాకూబ్, గణేష్, సోమన్న, బి.హరినాయక్ పాల్గొన్నారు.

బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలి

● జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సురేష్


మహబూబాబాద్‌లో పేద ముస్లింలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న సురేష్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబరు 6 : ప్రకృతి విపత్తుల సమయంలో నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సురేష్ కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్‌వీఎల్ ఫంక్షన్‌హాల్లో శుక్రవారం 50 మంది నిరుపేద ముస్లింలకు ఘనపురపు సేవా ట్రస్టు ఆధ్వర్యంలో సమకూర్చిన నిత్యావసర సరుకులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఘనపురపు సేవాట్రస్టు మానవసేవయే.. మాధవసేవగా భావిస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. అందులో తనను భాగస్వామిని చేసినందుకు ఘనపురపు సేవాట్రస్టుకు అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. జిల్లాలో ప్రకృతి విలయతాండవం మూలంగా నష్టపోయిన కుటుంబాలకు చేయూతనందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి యూ.తిరుపతి, పీపీ చిలుకమారి వెంకటేశ్వర్లు, ట్రస్టు వ్యవస్థాపకుడు ఘనపురపు అంజయ్య, చైర్మన్ సుభాషిణి, ట్రస్టు సభ్యులు దార ఇందుభారతి, మాదాటి శ్రీనివాస్, తక్కెళ్లపల్లి విజితాప్రభాకర్‌రావు, వేమిశెట్టి చంద్రయ్యపారిజాతం, డాక్టర్ అన్వేష్, లక్ష్మీతేజస్విని, అరవింద్, రమ్యశ్రీ, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు వేమిశెట్టి వీరేందర్, టీపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి అంబాల శివకుమార్, టీపీసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ పింగ్రాల రామదాసు, పంజాల యాకయ్య, గాంధీ, వీరన్న, ప్రవీణ్, రాము, నాసర్, హలీం, సలీం పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం నిత్యావసర సరుకులు

● మహబూబాబాద్ రూరల్ : జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలతో నష్టపోయిన బాధితులకు అందించేందుకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో దాతల ద్వార సమీకరించిన నిత్యావసర సరుకులను బాధితులకు పంపిణీ చేసేందుకు శుక్రవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) బాధ్యులకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సురేష్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సంస్థ మహబూబాబాద్ శాఖ బాధ్యులు రెవెన్యూ శాఖ అధికారుల ద్వారా వరద బాధితులకు నిత్యావసర సరుకులను అందించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, కోర్టు పరిపాలన అధికారి క్రాంతికుమార్, ఐఆర్‌సీఎస్ జిల్లా చైర్మన్ పి.వరప్రసాద్, వైస్ చైర్మన్ డాక్టర్ బానోత్ నెహ్రూరాథోడ్, సభ్యులు గొర్రె వెంకన్న పాల్గొన్నారు.

‘మానుకోట జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా’


మాట్లాడుతున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్‌నాయక్

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబరు 6 : తాను పుట్టినగడ్డ మహబూబాబాద్ జిల్లా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. ప్రజాసేవ చేయడానికి రాజకీయాలోకి వచ్చానని, ప్రజల ఆశీస్సులతో తనకు ఈ పదవి దక్కిందని వివరించారు. మహబూబాబాద్ మునిసిపల్ కార్యాలయంలో శుక్రవారం పాలకమండలి సభ్యులు, అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. మునిసిపల్ చైర్మన్ పాల్వా యి రాంమోహన్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, అధికారులు మానుకోట పట్టణంలో వర్షాలతో జరిగిన నష్టం, మునిసిపాలిటీలో జరగాల్సిన అభివృద్ధిపై వివరించారు. ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రామాలను పర్యటిస్తూ ప్రజాసమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. పేదల అభ్యున్నతికి కేంద్రప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దళిత, గిరిజన ప్రజలకు ఇబ్బందులు కలిగితే..

దళిత, గిరిజన ప్రజలకు ఇబ్బందులు కలిగితే ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆశ్రయిస్తే తగిన న్యాయం జరుగుతుందని జాటోతు హుస్సేన్‌నాయక్ స్పష్టం చేశారు. 2004 వరకు ఉమ్మడిగా ఉన్న కమిషన్ ఆ తర్వాత ఎస్సీ, ఎస్టీ కమిషన్‌గా రూపొందించారని తెలిపారు. దళిత, గిరిజన, ఆదివాసీలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదన్నారు. మానుకోట జిల్లా కేంద్రంలో ఔటర్‌రింగ్‌రోడ్, ఆర్వోబీ ఏర్పాటుతో పాటు పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సర్కార్ భూములు, చెరువులను కబ్జాలు చేసి తప్పులు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదన్నారు. మునిసిపల్ అభివృద్ధి కోసం తయారు చేసిన డీపీఆర్‌ను హుస్సేన్‌నాయక్‌కు అందజేశారు. అనంతరం బంధం కుంట చెరువు వద్ద కోతకు గురైన రోడ్డును పరిశీలించారు. వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కమిషనర్ నోముల రవీందర్, డీఈ ఉపేందర్, ఫ్లోర్‌లీడర్లు బి.అజయ్‌సారథి రెడ్డి, చిట్యాల జనార్దన్ పాల్గొన్నారు.

జైజై వినాయక

(5వ పేజీ తరువాయి)

రూ. 20 వేల వరకు విక్రయిస్తున్నారు. శనివారం మండపాల్లో విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు జిల్లా నలుమూలల నుంచి యువకులు, ప్రజలు వచ్చి విగ్రహాలను తీసుకువెళ్లేందుకు అందుబాటులో ఉంచారు. గతేడాదిలో ప్రతిష్ఠించిన విగ్రహాల కంటే ఈసారి రెట్టింపు స్థాయిలో ఏర్పాటు చేయనున్నారు.

నిర్వాహకులపై తగ్గనున్న ఆర్థిక భారం..

వినాయక ఉత్సవాలను చేపడుతున్న నిర్వాహకులపై ఆర్థిక భారం తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు.. వివిధ ప్రాంతాల్లో గణేష మండపాలను ఏర్పాటు చేయడం మొదలు కొని నిమజ్జనం వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడానికి ఆయా గణేష మండలుల బాధ్యులు తలా కొంత భాగంగా నగదు జమచేసి ఖర్చులు ఎల్లదీసేవారు. ఈ సారీ ఎన్నికలు సమీపించిన క్రమంలో ఆయా ప్రాంతాలకు చెందిన చోటామోటా నాయకులు తాము విగ్రహాలను ఇప్పిస్తామంటూ ముందుకు వస్తుండటంతో ఉత్సవాల భారం ఆయా ప్రాంతాల వారిపై తగ్గుతుందని భావిస్తున్నారు.. ఒకవైపు విగ్రహాల ధరలు ఎక్కువగా ఉండటంతో పాటు మండపంలో డేకరేషన్, తొమ్మిది రోజుల పాటు నిర్వహించే పూజా సామగ్రి, ఇతర ఖర్చులు కూడా భారీగానే ఉండనున్నప్పటికీ గతంలో అయిన ఖర్చులకంటే ఈసారి నిర్వాహకులకు భారం తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.

మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించాలని..

మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని పర్యావరణ వేత్తలు సూచిస్తున్నారు. గత నాలుగు దశాబ్దాలుగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో రూపొందించిన గణనాథుని విగ్రహాలను వాడవాడలా ప్రతిష్ఠిస్తుండటంతో వాటి వల్ల పర్యావరణ పరంగానే కాకుండా తాగునీరు కలుషితమవుతోంది. దీని పర్యావసానాలు మరిన్ని ప్రత్యక్షంగా, పరోక్షంగా మనకు కనబడుతున్న క్రమంలో ఇకనైనా మట్టి ప్రతిమ, సహజ రంగులతో ఉన్న గణనాథుల్ని పూజించాలని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగిసిన తర్వాత విగ్రహాలను నిమజ్జనం చేయడంతో నీరు కలుషితమై పర్యావరణానికి ముప్పువాటిల్లే ప్రమాదమున్నందున ప్రతీ ఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, పూజించాలని అధికారులు సూచిస్తున్నారు. గణేష్ ఉత్సవాలకు పాఠశాలలు, పట్టణ కేంద్రాల్లోని వివిధ సెంటర్లలో స్వచ్ఛంద సంస్థలు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వినాయక మండపాలకు పోలీస్ అనుమతి తప్పనిసరిగా ఉండడంతో పాటు విద్యుత్‌శాఖ అనుమతి ఉండాలని సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు.

● పూజా సామగ్రికి గిరాకీ..

వినాయక విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఉపయోగించే పూజా సామగ్రికి గిరాకి ఉంది. పూజలో ఉపయోగించే మారేడుకాయ, చింతపలక్కాయ, వెలగకాయ, మారేడు, ఉత్తరేణి, జామఆకులు, గరక, ముగ్గుపువ్వు, మామిడి ఆకులు కలిపి రూ.100కు విక్రయిస్తున్నారు.

అపజయాలను విజయసోపానాలుగా మార్చుకోవాలి

● ప్రభుత్వ విప్ జాటోతు రాంచందర్‌నాయక్



మాట్లాడుతున్న రాంచందర్‌నాయక్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 6 : అపజయాలను విజయసోపానాలుగా మార్చుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రాంచందర్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్‌లోని జవహర్‌లాల్‌నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ) ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ లక్ష్యాన్ని ఎంచుకొని చదివితే సాధించలేనిదంటూ ఏమి ఉండదన్నారు. అపజయాలు ఎదురైనప్పుడు కుంగిపోకుండాఅనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ముందుకుసాగాలని సూచించారు. అనంతరం షీటీం ఎస్సై సునంద మాట్లాడుతూనూతన చట్టాలు, సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం రాంచందర్‌నాయక్‌ను సన్మానించారు. ఎన్ఐటీ వరంగల్ అసోసియేట్ ప్రొఫెసర్ సతీష్, ప్రిన్సిపాల్ బలరాంనాయక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వర్షం బాధితులకు అండగా ఉండాలి

● కురవి : గత కొన్ని రోజులుగా భారీ వర్షాలతో నష్టపోయిన ప్రజలు, రైతాంగానికి అండగా ఉండాలని డోర్నకల్ జాటోతు రాంచందర్‌నాయక్ పిలుపునిచ్చారు. కురవిలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ త్వరలో ప్రభుత్వం స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు పంట, ఇతర విధాలుగా నష్టపోయిన వారి వివరాలు సేకరిస్తుందని తెలిపారు. ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలంతా ఈ కార్యక్రమంలో నష్టపోయిన వారి వివరాలు అధికారులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కురవి దేవాలయ చైరన్ కొర్ని రవీందర్‌రెడ్డి, అవిరె మోహన్‌రావు, ఎన్.రాజేందర్‌కుమార్, బాదె వీరభద్రం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వరదలపై విమర్శించడానికి రాలేదు..

(5వ పేజీ తరువాయి)

వరద సాయంపై తాము మాట్లాడడంతో ఆయన వెంటనే స్పందించి బాధితులను ఆదుకుంటామని భరోసా ఇచ్చినట్లు చెప్పారు.

నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలి..

● బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మార్తినేని ధర్మారావు

వరద ముంపునకు గురైన బాధితులకు రాష్ట్రప్రభుత్వం బేషరతుగా వంద రోజులకు సరిపడ నిత్యావసర సరుకులు అందించాలని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మార్తినేని ధర్మారావు డిమాండ్ చేశారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాల్లో పర్యటిస్తూ ఖమ్మం జిల్లాలోని ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఖమ్మం మునిసిపాలిటీ సిబ్బంది వరద బాధితులను ఆదుకోవడంలో విఫలం చెందారని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు వరదముంపు బాధితులకు భోజనం పెట్టి ఆదుకున్నారని చెప్పారు. నేటికి అక్కడ బ్లీచింగ్ పౌడర్ లేక ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్‌రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు యాప సీతయ్య, పట్టణాధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, మోసంగి మురళి, ధర్మారపు వెంకన్న, మదన్, మాధవపెద్ది శశివర్ధన్‌రెడ్డి, సతీష్, నాగమణి, రేష్మా, ఇందుభారతి, రవీందర్‌రెడ్డి, చిరంజీవి, సురేందర్ పాల్గొన్నారు.

ఈటల రావిరాల పర్యటన రద్దు

● నెల్లికుదురు : ఎంపీ ఈటల రాజేందర్ నెల్లికుదురు మండలంలోని రావిరాల వరద బాధితులను శుక్రవారం పరామర్శించడానికి రావలసిఉండగా, సమయాభావం వల్ల రద్దు చేశారు. జిల్లాలోని కొన్ని గ్రామాలలో వరద బాధితులను పరామర్శించే సరికి రాత్రి కావడంతో రాలేకపోయారని బీజేపీ రావిరాల గ్రామశాఖ అధ్యక్షుడు రాస యాకిరెడ్డి తెలిపారు.

రైల్వేట్రాక్ కొట్టుకుపోవడంతో రైతులకు నష్టం

● మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 6 : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రైల్వేట్రాక్ కొట్టుకుపోవడంతో.. రైతుల పంటలు దెబ్బతిని నష్టం వాటిల్లిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ తెలిపారు. సికింద్రాబాద్‌లో శుక్రవారం దక్షిణ మధ్యరైల్వే డీఆర్ఎం బద్రేష్‌కుమార్‌జైన్‌ను కలిసి వినతిపత్రాన్ని అందించి, సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వర్షాలతో రైల్వేట్రాక్ కొట్టుకుపోవడం జరిగిందని, ప్రతీసారి వర్షాలు పడ్డ సమయంలో ట్రాక్‌లు కొట్టుకుపోయి రైతుల పంటపొలాల్లోకి నీరు చేరి తీవ్రనష్టం వాటిల్లుంతుందని వివరించారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అండర్ పాస్‌లు లేక ఇబ్బందులు పడుతున్నారని, రైల్వే అండర్ బ్రిడ్జీల నుంచి వాహనాలు పోయేలా నిర్మించాలని కోరారు. అండర్ బ్రిడ్జీలను మంజూరు చేసి నిర్మించి రైతులు నష్ట పోకుండా చూడాలన్నారు. మళ్లీ భారీ వర్షం కురిసిన ఇలాంటి సంఘటనలు పునారవృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రాక్ కొట్టుకుపోవడంతో నిలిచిపోయిన రైళ్లలో ప్రయాణికులకు ఆహారం అందించామన్నారు. గ్రామాల్లో ఉండే చెరువు కట్టల మీద దృష్టి పెట్టి బ్రిడ్జీలను నిర్మిస్తే ఇలాంటి ఘటనలు పునరావృతం కావన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మాధవపెద్ది రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

‘జల్ సంచయ్ జల భగీదరి’ ప్రారంభం

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబరు 6 : దేశ ప్రధాని నరేంద్రమోదీ శుక్రవారం ‘జల్ సంచయ్ జలభగీదరి’ కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. గుజరాత్ ప్రభుత్వం, భారత జలమంత్రిత్వ శాఖలఆధ్వర్యంలో ప్రారంభించిన కార్యక్రమంలో వీసీ ద్వారా మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పో, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ జల్ సంచయ్ జలభగీదరి ద్వారా హార్వెస్టింగ్ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తద్వారా ఇవి వర్షపు నీటిని సంరక్షిస్తాయని, దీర్ఘకాలిక నీటి స్థిరత్వాన్ని నిర్ధారిస్తాయని తెలిపారు. ఈ వీసీలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన రాజు, అడిషనల్ డీఆర్‌డీవో శాంతకుమారి, భూగర్భజలశాఖ డీఈ వి.సురేష్ పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్యసేవలు

● ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల సెప్టెంబర్6 : పేదలకు కార్పొరేట్ ఆస్పత్రులల్లో మెరుగైన వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం గార్లలోని సొసైటీ కార్యాలయం ఆవరణలో 62 మంది లబ్ధిదారులకు రూ. 15 లక్షల 21 వేల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీ కుటుంబంలో కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అందే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఎంపీడీవో మంగమ్మ, డిప్యూటీ తహసీల్దార్ జర్పుల సుధాకర్‌నాయక్, ఏవో కావటి రామారావు, మాజీ ఎంపీపీ రూపాబాయి. కాంగ్రెస్ నాయకులు మండా రాముగౌడ్, చిలక బాబు, ఎద్దు లక్ష్మయ్య, మన్నేపల్లి వెంకయ్య, కోలా కుమార్‌గౌడ్, బాబులాల్‌నాయక్, యాకుబ్ పాషా పాల్గొన్నారు.

బీజేపీవి మతతత్వ రాజకీయాలు

డోర్నకల్, సెప్టెంబరు 6 : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ మతతత్వ రాజకీయాలు అవలంబిస్తుందని సీపీఎం కేంద్ర కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగయ్య అన్నారు. శుక్రవారం గొల్లచర్లలో పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ బీజేపీ సమాజంలో అశాంతిని సృష్టిస్తుందన్నారు. వరదతో నష్టపోయిన వారిని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, డోర్నకల్ మండల కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టి వెంకన్న, బొమ్మన అశోక్‌కుమార్, జాగర్లమూడి ప్రసాద్, రైతుసంఘం నాయకులు బొబ్బ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటాయి జడ్పీఎస్ఎస్‌లో ఎస్‌పీఎల్ ఎన్నిక పోలింగ్

కొత్తగూడ, సెప్టెంబరు 6 : ఓటాయి జడ్పీఎస్ఎస్‌లో స్కూల్ పుపిల్ లీడర్ (ఎస్‌పీఎల్)ను ఎన్నుకునేందుకు శుక్రవారం పోలింగ్ నిర్వహించారు. నలుగురు విద్యార్థులు ఎస్‌పీఎల్ కోసం పోటీచేయగా విద్యార్థులే పీవోలు, ఏపీవోలు, పోలింగ్ ఏజెంట్లుగా వ్యవహరించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సాధారణ ఎన్నికలను ఎలా నిర్వహిస్తున్నారో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ ఎన్నిక పోలింగ్‌ను నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి తెలిపారు. కాగా, ఎన్నికలో విద్యార్థిని చెలుకలపల్లి ప్రసన్నలక్ష్మి ఎస్‌పీఎల్‌గా గెలుపొందారు. ముఖ్యఅతిథిగా ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మల్లెల సాంబయ్య, ఉపాధ్యాయులు పుల్సం సాంబయ్య, కోటేశ్వర్, దశరత్‌కుమార్, రాజు, రమేష్, సుధాకర్, రమ, శ్యామల, నర్సింహారావు, నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

‘బాధితులను ఆదుకోవడంలో విఫలం’

డోర్నకల్, సెప్టెంబర్ 6 : ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులను, బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ విమర్శించారు. సీరోలు మండలంలోని దుబ్బగడ్డతండా, మోదుగుగడ్డతండాలో శుక్రవారం ఆమె పర్యటించి, బాధితులను పరామర్శించారు. అనంతరం వరద బాధితులకు నిత్యావసర వస్తువులను అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్‌లు కొండపల్లి సీతారాంరెడ్డి, చేరెడ్డి బిక్షం రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సురేష్‌కుమార్ పాట్నీ, వెంకిట్యనాయక్, రమేష్ నాయక్, బోరగళ్ల శరత్‌బాబు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా నర్సింగరావు బాధ్యతలు

తొర్రూరు, సెప్టెంబరు 6 : ఎంపీడీవోగా సీహెచ్.నర్సింగరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో సిలార్ సాహెబ్ సొంత జిల్లాకు బదిలీకావడంతో నెలరోజుల క్రితం పెద్దవంగర ఎంపీడీవో వినయ్‌కుమార్ ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. కేసముద్రం సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న నర్సింగరావు ప్రమోషన్‌పై తొర్రూరు ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. నూతన ఎంపీడీవో నర్సింగరావుకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

‘బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది’

మరిపెడ రూరల్, సెప్టెంబరు 6 : వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని సీతారాం తండా, ఉల్లేపల్లిలోని వరద బాధితులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నూకల నరేష్‌రెడ్డి, జిల్లా నాయకుడు వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి, అఫ్జల్, మరిపెడ టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్, మద్దోజు వెంకన్న, పెద్దబోయిన ఐలమల్లు, యూత్ నాయకులు జాటోతు సురేష్‌నాయక్, బంక ప్రమోద్, నర్సింహారెడ్డి, గుండగాని వేణు, సుధాకర్ పాల్గొన్నారు.

అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడాలి

తొర్రూరు, సెప్టెంబరు 6 : ప్రపంచ కమ్యూనిస్టు మహానాయకుడు మావో మార్క్సిస్టు ఉపాధ్యాయ పిలుపు మేరకు దోపిడీ అణిచివేతలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలు కొనసాగించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో జరిగినసమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు వీరన్న, యాకయ్య, పుల్లయ్య, వెంకన్న, సోమనర్సయ్య పాల్గొన్నారు.

మట్టి గణపతులను ప్రతిష్ఠించాలి

తొర్రూరు, సెప్టెంబరు 6 : పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులనే ప్రతిష్ఠించి, పూజించాలని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ అధ్యక్షుడు చలువాది సత్యనారాయణ కోరారు. శుక్రవారం మట్టితో గణపతులను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి ఉప్పల నాగేశ్వర్‌రావు, పర్యావరణవేత్త దారం కుమారస్వామి, ఇమ్మడి రాంబాబు, సదాశివరావు తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

చిన్నగూడూరు, సెప్టెంబరు 6 : వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని, వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి ప్రవీణ్ అన్నారు. శుక్రవారం మన్నెగూడెం, మాలోతు తండా, రాంచంద్రు తండాలలో వైద్యాధికారి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు టెస్టులు చేసి మందులు పంపిణీ చేశారు. రాధాకుమారి, సుమలత, శ్రీవాణి, పద్మ పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యున్నతిలో టీచర్ల పాత్ర కీలకం

తొర్రూరు రూరల్, సెప్టెంబరు 6 : విద్యార్థుల అభ్యున్నతిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వెలికట్టె ఉన్నత, ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు పోగు శ్రీనుబాబు, ఉమాదేవి అన్నారు. వెలికట్టె ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు. స్థానికులు ప్రతికంఠం దేవేందర్‌రాజు, ధీకొండ శ్రీనివాస్, బత్తుల యాకయ్య, కొమ్ము సోమన్న, ప్రభాకర్, నారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం అందించాలి

మరిపెడ రూరల్, సెప్టెంబరు6 : భారీ వర్షాలతో వరద ముంపునకు గురై తీవ్ర నష్టంతో ఇబ్బందులకు గురతున్న ప్రజలకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయాన్ని అందించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం సీపీఐ బృందం మండలంలోని పురుషోత్తామాయగూడెం, సీతారాంతండా, ఉల్లేపల్లి, భూక్యతండా, బీచ్‌రాజ్‌పల్లిలోని బాధితులను పరామర్శించారు. సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు అబ్దుల్ రషీద్, బుర్రా సమ్మయ్య, పోలేపాక వెంకన్న, రియాజ్ పాల్గొన్నారు.